ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-09-2025, బుధవారం

## పబ్లిక్ గార్డెన్స్ లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న




## సీఎం రేవంత్ రెడ్డి

.30 వేల ఎకరాల్లో"ఫ్యూచర్ సిటీ" నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధం

.తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమని ఆయన ప్రశంసించారు.

.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రంపై ఒత్తిడి తెస్తోంది.

**హైదరాబాద్,సెప్టెంబర్17:**ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, మహిళల పాత్ర, అభివృద్ధి లక్ష్యాలపై మాట్లాడారు.మహిళల భాగస్వామ్యం,ఆర్థిక లక్ష్యాలతెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ,మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం.కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష ్యం" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.విద్య,రైతుల సంక్షేమం,జలహక్కులు విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందని ఆయన అన్నారు.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని,48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం వివరించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు.కృష్ణా,గోదావరి నదుల జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి రాజీపడేది లేదని స్పష్టం చేస్తూ,మన వాటా కోసం న్యాయపోరాటం కొనసాగుతోంది.ఇది తెలంగాణ ప్రజల హక్కు >>2



## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హైదరాబాద్ విమోచన దినం

**హైదరాబాద్,సెప్టెంబర్17:**హైదరాబాద్ విమోచన దినం సందర్భంగా,బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో,పెరేడ్ గ్రౌండ్స్ లో బుధవారం (ఈ రోజు) ఉదయం బారి ఎత్తున బహిరంగ సభను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా,కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, బండి సంజయ్,కిషన్ రెడ్డి,పలువురు నాయకులతో పాటు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పాల్గొన్నారు.పార్టీ,జాతీయ,రాష్ట్ర కార్యకర్తలు,ప్రజలు భారీ ఎత్తున సమావేశానికి హాజరయ్యారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్దకు చేరుకున్నారు. అక్కడ అమరవీరుల స్థూపం వద్ద సీఎం ఘన నివాళులర్పించారు. అంతేకాకుండా ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలని ఇప్పటికే ప్రభుత్వం సర్క్యులర్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఇంచార్జ్ మంత్రులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు.ఇవి కూడా చదవండి రాగల ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు నరేంద్రుడి జైత్రయాత్ర హైదరాబాద్ మరిన్ని చదవండి విద్యా విధానంపై రేవంత్ కీలక వ్యాఖ్యలు.విద్యా విధానంపై రేవంత్ కీలక వ్యాఖ్యలు..కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

## ప్రధాని మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, పవన్

**విజయవాడ,సెప్టెంబర్17:**ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రముఖుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా మోదీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.చంద్రబాబు ప్రశంసలు–దేశానికి దిశానిర్దేశం చేస్తున్న నేతసమాజ మాధ్యమం ఎక్స్‌వేదికగా చంద్రబాబు మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు లభించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. మోదీ ప్రవేశపెట్టిన సబ్ కా సాథ్,సబ్ కా వికాస్ నినాదం దేశంలోని అనేక కుటుంబాల్లో సానుకూల మార్పులను తీసుకొచ్చిందని కొనియాడారు. చంద్రబాబు మాట్లాడుతూ,వికసిత భారత్ 2047"లక్ష్యంతో మోదీ తీసుకుంటున్న చర్యలు భారతదేశాన్ని గ్లోబల్ లీడర్గా నిలబెట్టేందుకు ఎంతగానో దోహదపడుతున్నాయని ప్రశంసించారు. ప్రధానికి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆయన ఆకాంక్షించారు.పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు–మోదీది ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని నూరే నాయకత్వం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మోదీకి ఒక వివరణాత్మక సందేశంతో పుట్టినరోజు శుభాకాంక్షలు



తెలిపారు.మోదీ సామాన్య వర్గం నుంచి రాజకీయ శిఖరాగ్రానికి ఎదిగి, దేశానికి క్రమశిక్షణతో కూడిన నాయకత్వాన్ని అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మోదీ నాయకత్వం కేవలం పాలనకే పరిమితం కాకుండా,జాతీయ ఐక్యత,గౌరవం,ఆత్మవిశ్వాసం వంటి విలువలను ప్రజల్లో నాటిందని పవన్ అభిప్రాయపడ్డారు. మోదీ ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ భారత్, పేదల పట్ల చూపే సహానుభూతి,మరియు దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించడంలో చూపిన దృఢ సంకల్పం ఆయన నేతృత్వాన్ని అప్రతిమంగా నిలబెట్టాయని పేర్కొన్నారు.అంతర్జాతీయ రంగంలో మోదీ దౌత్యం అభినందనీయం పవన్ తన సందేశంలో మోదీ దౌత్యపరంగా తీసుకున్న సాహసోపేత నిర్ణయాలను ప్రశంసించారు.అంతర్జాతీయ వేదికలపై భారత దేశ ప్రయోజనాలను కాపాడడం, గ్లోబల్ సౌత్ తరపున మాట చెప్పడం వంటి విషయాల్లో మోదీ చూపిన నైపుణ్యం భారత గౌరవాన్ని పెంచిందని అన్నారు. ఈ పుట్టినరోజు సందర్భంగా మోదీకిఆరోగ్యంగా,శక్తివంతంగా,దేశానికి మరింతకాలం సేవచేసే శక్తి ప్రసాదించాలని పవన్ కల్యాణ్ ప్రార్థించారు.దేశాన్ని ఐక్యత,శ్రేయస్సు, అంతర్జాతీయ గౌరవం దిశగా నడిపించేందుకు మోదీకి అన్ని శక్తులు చేకూరాలని ఆకాంక్షించారు.

## మెట్రోలో ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా నియామకం



**హైదరాబాద్,సెప్టెంబర్17:**తెలంగాణ ప్రభుత్వం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత దిశగా మరో ముఖ్యమైన చర్య తీసుకుంది. ట్రాన్స్‌జెండర్ సమాజానికి సామాజిక,ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు ఈ చర్యలు భాగంగా ఉన్నాయి. హైదరాబాద్ మెట్రోలో 20 మందికి భద్రతా ఉద్యోగాలుహైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మంది ట్రాన్స్‌జెండర్‌లను సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ నియామక పత్రాలను రాష్ట్రరవాణా శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్వయంగా అందజేశారు.ఈ ఉద్యోగాల ద్వారా వారు మెట్రో రైళ్లభద్రతా బాధ్యతల్లో భాగస్వాములవు తున్నారు.ట్రాన్స్‌జెండర్‌లకు అండగా ప్రభుత్వం: మంత్రి లక్ష్మణ్ ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌మాట్లాడుతూ,ట్రాన్స్‌జెండర్ సమాజానికి పూర్తి మద్దతుగా నిలవాలన్నదే కాంగ్రెస్‌ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆశయాలను అనుసరిస్తూ,వారికి ఆత్మగౌరవంతో జీవించేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నామనిచెప్పారు.ట్రాఫిక్‌విభాగంలో కూడా ఉద్యోగా వకాశాలు ఇంతకు ముందు ట్రాన్స్‌జెండర్‌లకు ట్రాఫిక్ నియంత్రణ విభాగంలో ఉపాధి కల్పించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో, ఇప్పుడు మెట్రో రైల్ లాంటి ప్రముఖ సంస్థలో భద్రతా సిబ్బందిగాఅవకాశం కల్పించామని వివరించారు. అన్ని రంగాల్లో రాణించాలి: ప్రభుత్వ >>2

## మెట్రో ఎండీగా హెచ్ఎండీఏ కమిషనర్



**హైదరాబాద్,సెప్టెంబర్17:**హైదరాబాద్ మెట్రో రైలు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సుదీర్ఘ కాలం సేవలందించిన ఎన్‌వీఎస్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన కొత్త బాధ్యతలు అప్పగించింది.సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం, పట్టణరవాణా రంగంలో ఆయనఅనుభవాన్ని మరింతసమర్థంగా వినియోగించు కోవాలని నిర్ణయించింది.ఈక్రమంలో ఆయనను ప్రభుత్వ సలహాదారుగా(పట్టణ రవాణాశాఖ) నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.ఈపదవిలో ఆయన రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు.ఎన్‌వీఎస్ రెడ్డి దశాబ్దాల పాటు మెట్రోరైలు అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు.ప్రణాళిక,నిర్మాణం,ఆపరేషన్స్ వరకు ప్రతీ దశలోనూ ఆయన సూచనలు,పర్యవేక్షణతో మెట్రో రైలు వ్యవస్థ విజయవంతంగా ముందుకు సాగింది.హైదరాబాదు వంటి వేగంగాపెరుగుతున్న నగరంలో ప్రజలకు సౌకర్యవంతమైన,సమయాన్ని ఆదాచేసే రవాణా ప్రత్యామ్నాయంగా మెట్రోను రూపుదిద్దడంలో ఆయనకృషి ప్రత్యేకంగా నిలిచింది.మెట్రోరైలు ఎండీగా పూర్తిస్థాయి అదనపుబాధ్యతలను ఈఅనుభవం దృష్ట్యా ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించడం ద్వారా,పట్టణ రవాణా ప్రాజెక్టుల విస్తరణకు,కొత్త రవాణా విధానాల రూపకల్పనకు ఆయన సలహాలను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.ఎన్‌వీఎస్ రెడ్డి స్థానంలో.హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ కు హైదరాబాద్ మెట్రో రైలు ఎండీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు.హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్న సర్ఫరాజ్, మెట్రో రైలుప్రాజెక్టుల విస్తరణ, నిర్వహణలో సమన్వయ బాధ్యతలను పర్యవేక్షిస్తారు.ఇక రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులతో పాటు ఇతర కేడర్‌లకు చెందిన అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.సంక్షేమ శాఖల డైరెక్టర్‌గా శ్రుతి ఓజాఈ బదిలీల ద్వారా వివిధశాఖలలో పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం,నూతన అధికారులకు కీలకబాధ్యతలు అప్పగించడం ప్రభుత్వ లక్ష్యంగాకనిపిస్తోంది. మహిళా శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల డైరెక్టర్‌గా శ్రుతి ఓజా నియమితులయ్యారు.మహిళలు,పిల్లలసంక్షేమానికి సంబంధించిన పథకాలను పర్యవేక్షించడంలోఆమె కీలకపాత్ర పోషిస్తారు.ఇంటర్మీడియెట్ విద్యసంచాలచాలకుడుగా ఉన్న కృష్ణ ఆదిత్యకు సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా అదనపు బాధ్యతలుఅప్పగించారు.విద్యారంగంలో గురుకుల వ్యవస్థను మరింత బలోపేతం చేయుటవమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న కోట శ్రీవత్సకు హెచ్ఎండీఏ కార్యదర్శిగా >>2

## నేడు లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో రోడ్ షో



**విజయవాడ,సెప్టెంబర్17:** ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేశ్ లండన్ నగరంలో కీలకరోడ్ షోనిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన చేపట్టిన ఈ పర్యటన పారిశ్రామిక రంగానికి విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టనర్ షిప్‌సమ్మిట్ 2025కు ఆహ్వానం లక్ష ్యంగా నవంబర్14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్2025" కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ రోడ్ షో ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు, పెట్టుబడుల ప్రవాహం పెరుగుతాయని ప్రభుత్వంఆశిస్తోంది.ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్‌లో కీలక సమావేశం లండన్‌లోని పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ రోడ్ షో జరగనుంది.ఇందులో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్‌ఘోష్,టెక్ మహీంద్రా యూరప్ అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంక్ యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్ తదితర ప్రముఖులు పాల్గొంటున్నారు. మొత్తం 150 మంది అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలు(150,సీఒఒలు,అధికాధికారులు హాజరవుతున్నారు.లోకేశ్ స్పీచ్ హైలైట్స్–వేగవంతమైన అనుమతుల ప్రక్రియఈ సమావేశంలో నారా లోకేశ్,రాష్ట్రంలో కొత్తప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడంలో చూపుతున్న స్పీడ్, >>2

## మోదీ నియంత్రణలో ఇసి



## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**విజయవాడ,సెప్టెంబర్17:**దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం జరుగుతుందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిల తెలిపారు.ఈ మేరకు ఆమె మంగళవారం ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతిలో బందీగా మారిందని,బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమెతీవ్రంగావిమర్శించారు.ఈసీపై సంచలన ఆరోపణలు స్వేచ్ఛగా,నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఈసీ,పూర్తిగా బీజేపీ ప్రయోజనాలకోసం పనిచేస్తోందని షర్మిల>>2

## రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు



**విజయవాడ,సెప్టెంబర్17:**రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తన పాలనలో రైతులను దోపిడీకి గురి చేయడమేంటి అని ప్రశ్నించారు.ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమోటా రైతులకోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదు,క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని స్పష్టం చేశారు.మద్దతు ధర మరియు మార్కెట్ డైనమిక్స్ మార్కెట్లో ధరలు పెరగడం,తగ్గడం అనేది సహజమని, ధరలు తగ్గినప్పుడు మద్దతు ధరచెల్లించి రైతులకున్యాయం చేస్తామనిచెప్పారు. ధరలు పెరిగినప్పుడు వినియోగదారులకు సబ్సిడి రూపంలో సరసమైన ధరలలో ఉత్పత్తులు అందజేస్తామని తెలిపారు.2025లో ఉల్లి ధరలు పతనమవుతాయని ముందుగానే అంచనా వేసి, క్వింటాకురూ.1200 మద్దతు ధర ప్రకటించామని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రత్యక్షంగా రైతుల నుండి ఉల్లిని కొనుగోలు చేసి,రైతు బజార్ల ద్వారా అమ్మకాలు చేశామని వివరించారు.అదేవిధంగా మార్కెట్ వ్యత్యాసపు ధరపథకం కింద ప్రభుత్వం రైతులకు అదనపు చెల్లింపులు చేసిందనిచెప్పారు. గత ప్రభుత్వ చర్యలతో పోలిక 2016లో 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని 7,723 మంది >>2

## పరిరక్షణ కోసం కట్టలు తెంచుకున్న అనంత పేదల జానాగ్రహం

**విజయవాడ,సెప్టెంబర్ 5:**సంస్థను అనంతపురం పేదలకు దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై భగ్గుమన్న అనంత కలెక్టరేట్ ముట్టడి. ఇప్పటికైనా అనంతపురంజిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు,ఎంపీ లు స్పందించాలి లేదంటే జనాగ్రహం తప్పదు అంటూధర్నాలు చేస్తున్నఅనంతపురం ప్రజలు. అనంతపురం ప్రజలుజనాగ్రహం:కోసం కదంతొక్కిన ప్రజలు.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా శక్తివంతమైన ఉద్యమం ప్రజాశక్తితోముందుకు పోతుంది కేంద్రం దిగివస్తే సమస్య పరిష్కారంఅవుతుందనిఆశిస్తున్నాం.చంద్రబాబు గారు అనంతపురం చుట్టుపక్కల ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థను కూటమి ప్రభుత్వం రెన్యువల్ చేయకుండా హింసిస్తున్నారు దీని వల్ల ప్రజలు నష్టపోతున్నారు అడుక్కున్నారు ఈరోజు అంటూ ఉద్యమంగా వచ్చారు..నెక్స్ట్ నేపాల్‌లో లాగ యుద్ధం అవ్వకుండా చూసుకోండి అనిహెచ్చరిస్తున్నారు.విసెంటే ఫెర్రర్,జర్నలిస్ట్ యాన్ పెర్రీతో పాటు మరో ఇద్దరు స్థానిక వాలంటీర్లు అనంతపురానికి వచ్చారు. వాళ్లు కొత్తగా స్థాపించిన రూరల్ డెవలప్మెంట్




ట్రస్ట్ అనే సంస్థ ద్వారా కరువు ప్రభావిత ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.బత్తలపల్లి హాస్పిటల్ అనేది 360 పడకల సెకండరీలెవల్ ఆసుపత్రి, ఇది ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ వర్గాలకు నాణ్యమైన మరియు సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి 2000లో విసెంటే >>2

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హైదరాబాద్ విమోచన దినం

>>అదనపు బాధ్యతలు ఇచ్చారు. సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఎం.రాజిరెడ్డిని హైదరాబాద్‌లోని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌లుగా ఉన్న ఆర్.ఉపేందర్‌రెడ్డి,టి.వెంకన్నలను హెచ్‌ఎండీఏలో మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్‌లుగా నియమించారు.ఈ బదిలీలు,కొత్త నియామకాలు ఆదిలాబాద్ జడ్పీ సీఈవోగా ఉన్న జి.జితేందర్‌రెడ్డి టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా నియమితులయ్యారు.కరీంనగర్ హౌసింగ్ పీడీగా ఉన్న రాజేశ్వర్‌ను ఆదిలాబాద్‌కు అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు.ఈ బదిలీలు,కొత్త నియామకాలు రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులను సూచిస్తున్నాయి.పట్టణ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో వేగాన్ని పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

## లండన్‌లో లోకేశ్ నేతృత్వంలో రోడ్ షో

>> పారదర్శకతను హైలైట్ చేయనున్నారు.గత 15 నెలల్లో రూ.10 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని మొత్తం 122 మెగా ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని లక్ష ఎకరాల్లో పరిశ్రమల కోసం ఇండస్ట్రియల్ క్లస్టర్లు సిద్ధమయ్యాయని వివరించనున్నారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్-ఏపీ పెట్టుబడి అవకాశాలపై దృష్టి లోకేశ్ ఈ రోడ్ షోలో ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పెట్టుబడి అవకాశాలను వివరించనున్నారు. ముఖ్యంగా:పోర్టు ఆధారిత పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీ డిజిటల్ ఇన్నోవేషన్ ఆధునిక తయారీ రంగాలు ఇవి రాష్ట్ర పెట్టుబడులకు కేంద్రబిందువులుగా మారనున్నాయని చెప్పనున్నారు.ప్రఖ్యాత సంస్థలతో ప్రత్యక్ష భేటీలు రోడ్ షో సందర్భంగా లోకేశ్, హిందూజా,రోల్స్ రాయిస్, ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా,లండన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ప్రత్యక్షంగా సమావేశమవుతున్నారు. వీరితో ట్రేడ్,టెక్నాలజీ,గ్రీన్ గ్లోబల్ గ్రోత్ పై కీలక చర్చలు జరగనున్నాయి.

## రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు

>> రైతుల నుండి కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించామని, 2018లో 9,740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాలు కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు.2025లో కూడా వేలాది క్వింటాల ఉల్లి కొనుగోలు జరిగిందని వివరించారు.జగన్ హయాంలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు నామమాత్రంగా రూ.770 మద్దతు ధర ప్రకటించి,ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయలేదని విమర్శించారు. ఆ సమయంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ స్పందించలేదని ఆరోపించారు. కేవలం 250 మంది రైతుల దగ్గర రూ.75 లక్షల విలువైన ఉల్లిని కొనుగోలు చేసి మోసం చేశారని అన్నారు.బహిరంగ సవాలు ప్రస్తుతం రైతు బజార్లలో ఉల్లి ధరలు రూ.12-15 ఉంటే, బిగ్‌బాస్కెట్‌లో రూ.34కి అమ్ముతున్న విషయాన్ని మాజీ సీఎం జగన్ ప్రస్తావించడం ఆశ్చర్యమని చెప్పారు. 2020లో మీ పాలనలో ఎంత ఉల్లి కొనుగోలు చేశారో, రైతులకు ఎన్ని కోట్లు చెల్లించారో బహిరంగంగా చెప్పగలరా అంటూ సవాలు విసిరారు.గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడాను ఉదాహరణలతో సహా వివరించామని, ఇలాగే బహిరంగంగా చెప్పే ధైర్యం జగన్‌కి ఉందా అని ప్రశ్నించారు.

## పరిరక్షణ కోసం కట్టలు తెంచుకున్న అనంత పేదల జానాగ్రహం

>> ఫెర్రర్ చేత స్థాపించబడింది,ఇది విస్తృతశ్రేణి విభాగాలు మరియు ప్రత్యేక సేవలను అందిస్తుంది.బత్తలపల్లి ఆసుపత్రి గురించి ముఖ్య వివరాలుఫౌండేషన్:ఈ ఆసుపత్రి 2000లో స్థాపించబడింది మరియు దీనిని విసెంటే ఫెర్రర్, అన్నే ఫెర్రర్ మరియు డాక్టర్ వై. బాల సుబ్బయ్య ప్రారంభించారు.సేవలు:ఇది 12 కంటే ఎక్కువ విభాగాలలో సమగ్రమైన సేవలను అందిస్తుంది,వాటిలో: జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ ఆర్థోపెడిక్స్ మరియు ట్రామాటాలజీ గైనకాలజీ మరియు ప్రసూతి శాస్త్రం పీడియాట్రిక్స్ నియోనాటాలజీ అనస్థీషియాలజీ నొప్పి వైద్యం అత్యవసర వైద్యం క్రిటికల్ కేర్/ప్రత్యేక సేవలు: ఈ ఆసుపత్రిలో అంటు వ్యాధుల కోసం ప్రత్యేక విభాగం ఉంది మరియు 19 వంటి వ్యాప్తిని నిర్వహించడంలో దాని పాత్రకు గుర్తింపు పొందింది.సంఘంలో పాత్ర: గ్రామీణ ప్రజలకు అందుబాటులో మరియు సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో బత్తలపల్లి ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తుంది, ఈ ప్రాంతంలోని ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఇప్పుడున్న ప్రభుత్వాలుఈ సంస్థని పాడు చెయ్యాలని అనుకుంటున్నారు.ప్రభుత్వాలు ఎలానో సహాయం చెయ్యరు విల్లు ఐనా చేస్తున్నారు కాదు కానీవీళ్ళనికూడాచెయ్యనిస్తలేరు.అనంతపురం పెద్దవాళ్లకు ఇదే ఓపెద్ద వరం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌వాల్లు ఇప్పటివరకూ ఇచ్చిన సేవల్లో,సుమారు 84,791 గృహాలు నిర్మించారు. అలాగే 1,665 అనుబంధపాఠశాలలుసమాజ కేంద్రాలు జరిగింది.

## మెట్రోలో ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా నియామకం

>> ఆశయంట్రాన్స్‌జెండర్ సమాజం అన్ని రంగాల్లో ముందుకు రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో వారు తమ జీవితాల్లో నూతన దారులు తెరిచి, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని ఆకాంక్షించారు.

## మోడీ నియంత్రణలో ఇసి పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

>> ఆరోపించారు.కేవలం ఈసీ మాత్రమే కాకుండా సీబీఐ,ఈడీ,ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోడీ గుప్పిట్లో ఉన్నాయని,ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆరోపణలకు మద్దతుగా, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు.కర్ణాటకలోని మహాదేవపురని యోజకవర్గంలో లక్షదొంగ ఓట్లు నమోదయ్యాయని,మహారాష్ట్ర ఎన్నికల్లో పోలింగ్ చివరి గంటలో అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోలయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలకు ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు.సంతకాల సేకరణ ఉద్యమం ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమైందని షర్మిల తెలిపారు.ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు.అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం

>> అని అన్నారు.హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి హైదరాబాద్‌ను గేట్ ఆఫ్ వరల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి,దాని పరివాహక ప్రాంత ప్రజలకు మెరుగైన జీవితం కల్పించనున్నామని,ప్రపంచ స్థాయి నిర్మాణాలతో మూసీని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.ఈ ప్రాజెక్టుకు డిసెంబర్‌లో శ్రీకారం చుడతామన్నారు.అలాగే 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ" నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే కొందరు దీనికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

## చెల్లి ప్రేమికుడిని..నరికి చంపిన అన్నలు..ఎక్కడంటే?

తమిళనాడులో ఓ దారుణం చోటుచేసుకుంది.మైలదుత్తురై జిల్లా ఆదియమంగళం గ్రామంలో ప్రేమ వ్యవహారం భయంకర హత్యకు దారి తీసింది.యువతిని ప్రేమించిన యువకుడిని ఆమె కుటుంబ సభ్యులే హత్య చేసిన ఘటన స్థానికులను కుదిపేసింది.తమ కుమార్తెను ప్రేమించడమే కాకుండా రహస్యంగా పెళ్లికి సిద్ధమయ్యాడన్న సమాచారంతో ఓ కుటుంబం ఈ ఘాతుకానికి పాల్పడింది. ప్రియురాలి తల్లిదండ్రులే ఈ హత్య చేయించినట్టు పోలీసుల విచారణలో వెలుగు చూసింది. ఆదియమంగళం గ్రామానికి చెందిన వైరముత్తు(28),మాలిని(26) గతపదేళ్లుగాప్రేమించుకుంటున్నారు. వైర ముత్తు ఐటీఐ చదువుతూ వాహన మెకానిక్‌గా కూడా పనిచేస్తున్నాడు. అదేప్రాంతానికి చెందిన గ్రాడ్యుయేట్ మాలిని (26)తో ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది.ఈ యువతి చైన్నైలోని ఓ సెల్ ఫోన్ కంపెనీలో పనిచేస్తోంది.ఇద్దరిది ఒకే కులమైనప్పటికీ, వీరి ప్రేమ వ్యవహారానికి పెద్దల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది.ముత్తు మెకానిక్ కావడంతో ఆ యువతి తల్లిదండ్రులు వారి ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ ప్రేమ వ్యవహారంపై తరచూ గొడవలు అయితే వైరముత్తును ప్రేమించిన మాలిని అతనిని వదులు కోవడానికి సిద్ధంగా లేదు. అయితే కుటుంబ సభ్యులు మాత్రం అతడితో పరిచయం మానుకోవాలని పదేపదే హెచ్చరించారు. ఇరు కుటుంబాల మధ్య ఈ ప్రేమ వ్యవహారంపై తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 12వ తేదీన ఆ యువతి వైర ముత్తు వద్దకువెళ్లినట్టు సమాచారం. చివరకు వ్యవహారం పోలీసు స్టేషన్‌కు చేరడంతో పెద్దలను పిలిపించి పంచాయితీ పెట్టారు.ఇద్దరూ మేజర్లు కావడంతో పోలీసులు మాలినిని వైరముత్తుకు అప్పజెప్పారు.పోలీస్ స్టేషన్ బయటే వైరముత్తును చంపేస్తానని మాలిని తల్లి విజయ బెదిరించడం కలకలం రేపింది.పోలీసు స్టేషన్ నుంచి బయటకు వచ్చిన ఆ యువతి తల్లిదండ్రులు వైరముత్తును హతమార్చేందుకు వ్యూహం పన్నారు.ఎప్పటిలాగే మాలిని మరునాడు ఉదయం ఉద్యోగం చేసేందుకు చెన్నై వెళ్లడానికి సిద్ధమైంది.ఆమెను బస్సు ఎక్కించి తిరుగు పయనంలో ఉన్న వైర ముత్తుపై మంగళవారం తెల్లవారు జామున దాడి జరిగింది.వారి నుంచి తప్పించుకుని గ్రామంలోకి పరుగు తీసినప్పటికి ద్విచక్ర వాహనం పై వస్తున్నఅతడ్ని మాలిని సోదరులు గ్రామ శివారులో కత్తులతో దాడి చేశారు.వారి నుంచి తప్పించుకుని గ్రామంలోకి పరుగు తీసినప్పటికి వారు అతడ్ని వదలలేదు.వారు వెంటాడి వేటాడి మరీ హతమార్చారు. మాలిని సోదరులు కత్తులు, గొడ్డళ్లతో నరికి నరికి చంపారు.సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.వైర ముత్తు కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఆ యువతి తల్లిదండ్రులు పత్తా లేకుండా పోవడంతో ఈ హత్యను వారే చేయించి ఉంటారన్న నిర్ధారణకు వచ్చిన పోలీసులు వారి కోసం గాలిస్తున్నారు.పరువు హత్యపై పలు రాజకీయ పార్టీలు భగ్గుమన్నాయి. రోడ్డుపై ధర్నా నిర్వహించాయి.నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇవ్వడంతో విరమించాయి.

## వృత్తి, ఉద్యోగాల్లో ఒత్తిడికి లోనవుతున్న మహిళలు

**హైదరాబాద్,సెప్టెంబర్16:** మహిళలకు ఎన్నోసవాళ్లు ఉన్నాప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని మంత్రి సీతక్కఅన్నారు.మంగళవారం సచివాల య మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులుగా ఎన్నికైన మహిళలచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ మహిళ కు ఉద్యోగం అంటేనే అదనపుబాధ్యత ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొక వైపువృత్తి బాధ్యతలు.రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.కుటుంబ బాధ్యతలు,వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు లోను అవుతుంటారు కానీ ఆ ఒత్తిడిలను అధిగమించి రాణిస్తున్న మహిళలు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఫ్యామిలీ భారాన్ని మోస్తూ ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.భర్త సహకారం ఉన్న మహిళా ఉద్యోగులు అదృష్టవంతులు అత్తమామలు, భర్త, పిల్లల బాధ్యతలు సునాయాసంగా మోయగలరన్నారు.భూదేవికి ఉన్నంత ఓపిక భూదేవికి ఉన్నంత ఓపిక మహిళలకు ఉన్నందున కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు.అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాలను చర్చించేందుకు ఈనెల 22న రౌండ్ టేబుల్‌సమావేశాన్నినిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి మహిళ ఉద్యోగులను ఆహ్వానిస్తున్నామన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వచ్చేఅభిప్రాయాలను బట్టినూతన పాలసీతీసుకొస్తామ ని,ఉచిత బస్సుప్రయాణం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.



మహిళల ప్రతిభను బయటికి రాకుండా చేసేందుకు గొడవలను భూతద్దంలో పెట్టి చూయిస్తున్నారన్న మంత్రి సీతక్క మహిళలు ఐక్యత సాధిస్తే అన్ని సాధించినట్లు తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకుల ఏర్పాటు ద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని మహిళా ఉద్యోగులకు మా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా మాతో చెప్పుకోవచ్చు తెలంగాణ ప్రభుత్వ గౌరవాన్ని కాపాడే విధంగా మహిళా ఉద్యోగులు పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా పాలన



మెదక్:ప్రజా సంక్షేమము కోసమే ప్రజా పాలన అందిస్తున్నాం అని జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామని అన్నారు.అనంతరం వివిధ రంగాల్లో మెదక్ జిల్లా ప్రగతి నివేదికను తెలిపారు. మహాలక్ష్మి పథకం తో జిల్లాలో ఇప్పటి వరకు 3 కోట్ల 55 లక్షల సార్లు మహిళలు ఉచిత రవాణా సౌకర్యం వినియోగించుకున్నారు అని దీని ద్వారా మహిళకు 87 కోట్ల 81 లక్షల లబ్ధి జరిగిందన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా లక్ష 27 వేల 381 విద్యుత్ వినియోగ దారులకు 200 యూనిట్ల లోపూ ఉచిత విద్యుత్ బిల్లు అందించి మందిమంది 69 కోట్ల 19 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు.వ్యవసాయ శాఖ రైతు భరోసా:వానకాలం 2025 సీజన్‌కు గాను మొత్తం 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అంచనా వేసి జమ చేయడం జరిగింది.రైతు రుణమాఫీ:మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతులకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.వైద్య మరియు ఆరోగ్య శాఖరాజీవ్ ఆరోగ్యశ్రీ: రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పథకానికి 10 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా జిల్లాలో 25 వేల 826 మంది పేరు చికిత్సలు పొందగా, అందుకు గాను ప్రభుత్వం 68 కోట్ల 84 లక్షల రూపాయలు ఖర్చు చేసింది.జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం జరిగింది.కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్‌కు 180 కోట్ల రూపాయలు మరియు నర్సింగ్ కాలేజి బిల్డింగ్‌కు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.పౌర సరఫరా శాఖ 500 రూపాయలకే పంట గ్యాస్:ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4లక్షల 68వేల 195గ్యాస్ సిలిండర్లు500రూపాయలకే పంచి ఇవ్వడం జరిగింది.దీని కోసం ప్రభుత్వం13 కోట్ల18 లక్షల రూపాయలు సబ్సిడీ అందించింది.ప్రజా పంచాయితీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 32 వేల 579 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా సెప్టెంబర్ 2025 మాసానికి గాను 4 వేల 850 మెట్రిక్ టన్నుల సరకు పంపిణీ చేయడం జరిగిందన్నదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిసినల్ కలెక్టర్ నగేష్ గౌడ్, మ్మెల్యే మైనం పల్లి రోహిత్,ఎస్పీ శ్రీనివాస్ రావు లతో పాటు అన్ని శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కెమికల్స్ ను గుర్తించడానికి ఎక్సైజ్ టీమ్లుకు శిక్షణ



**హైదరాబాద్,సెప్టెంబర్17:**గంజాయి,డ్రగ్స్ తనిఖీలకు వెళ్లినపుడు ప్రత్యక్షంగా పట్టుకోవడంతోపాటు సింథటిక్ డ్రగ్స్,ఆల్ఫోజోలం,కెమికల్స్‌న్ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ టీమ్లు తనిఖీలు నిర్వహించినపుడు చాల విషయాలను గుర్తుకు పెట్టుకోవాలని ఎక్స్‌ఫర్ట్,డ్రగ్ ఇన్స్పెక్టర్‌సి.హెచ్.కార్తిక్ చైతన్యఅన్నారు.ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఎక్సైజ్‌శాఖ స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్లతోపాటు ఎన్ఫోర్స్ మెంట్,ఎస్ టి ఎఫ్,డిటిఎఫ్ టీమ్ కు కెమికల్స్ ను ఎలా గుర్తించడం అనే విషయంపై అవగహన సమావేశాన్ని నిర్వహించారు.ఆదివారం నాచారం,చర్లపల్లి ప్రాంతాల్లో డ్రగ్స్‌తయారీకి వినియోగించే మెపెడ్రెనుపట్టుకున్నారు.తనిఖీలకు టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్శాఖ అదేవిధంగా ఒక పాఠశాలలో ఆల్ఫోజోలం తయారీ విషయం వెలుగులోకి వచ్చింది.ఇటువంటి సమయాల్లో తనిఖీలకు టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్శాఖ వెళ్లినప్పుడు యంత్రాంగం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాన్ని పవర్ ప్రజెంటేషన్ ద్వారా విరవరించారు.తనిఖీల్లో ప్రధానంగా ఎక్సైజ్ శాఖ టీమ్లు వెళ్లినపుడు పెంటనీల్, ఆల్ఫోజలం,డ్రగ్స్ మెపెడ్రోన్ సిం థటిక్ డ్రగ్స్ తయారీపై యూనిట్ల వద్దకు వెళ్లినపుడు ముందుకమికల్స్ మిలితంకోసం తయారుచేసిన లేదారాసిన నోటన్ను,మ్యాపులను,అక్కడ ఉన్నకెమికల్స్‌ను,తయారీయంత్రాలను స్వాధీనంచేసుకోవాలన్నారు.ఏరకమైనడ్రగ్స్ తయారీ చేస్తున్నాడనే విషయం అనంతరం సంబందిత నిందితులు ఏ రకమైన డ్రగ్స్ తయారీ చేస్తున్నాడనే విషయం కోసం స్థానికంగా ఉన్న కెమికల్స్‌వివరాలను గుగూల్‌లో పబ్ చామ్,ఎంఎస్ఎస్ లాంటి గుగూల్లో సైట్లలో సమాచారం పక్కా విషయాన్ని తెలుసు కునే అవకాశం ఉంటుందన్నారు.ఈ మాత్రం జాగ్రత్తలు తీసుకుంటే కేసులను బాగా చేయడంతో పాటు నిందితులను పట్టుకోవచ్చున్నారు.ఈసమావేశంలో ముఖ్యఅథితిగా అడిషనల్ కమి షనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, అసిస్టెంట్ కమి షనర్లు ప్రణవీ,అనిల్ కుమార్రెడ్డి,ఆర్.కిషన్,జి .శ్రీనివాసరెడ్డి, అడిషనర్ ఎస్పీ వెంకటేశ్వర బాబు,ఎస్ టి ఎఫ్ డీఎస్పీలు తులశ్రీనివాసరావు,తిరుపతి యాదవ్,ఈఎస్లు ప్రదీర్రావు,నవీన్,ఉజ్వలరెడ్డిలు పాల్గన్నారు.

## వెంకన్న దర్శనంలో గవర్నర్ జస్టిస్ నజీర్



**తిరుమల,సెప్టెంబర్17:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు.తిరుపతిలో రెండు రోజులు జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సు అనంతరం మంగళవారం ఉదయం గవర్నర్ జస్టిస్ నజీర్,ఆయన దంపతులు మరియు కుటుంబ సభ్యులు తిరుమల ఆలయానికి విచ్చేశారు.ఆలయ మర్యాదలతో స్వాగతం ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు,ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం గవర్నర్ కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన గవర్నర్ దంపతులు ఆనందనిలయంలోకి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సులు పొందారు మరియు కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి సత్కారం టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు,ఇఒ సింఘాల్ గవర్నర్ దంపతులకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తుడి ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి,బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## తిరుమలగిరిలో 3వేల మంది అనర్హులు

**వాషింగ్టన్,సెప్టెంబర్16:** హైదరాబాద్ :పేదప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. సచివాల యంలో మంగళవారం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి జఠిలం చేయొద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు.నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40 నుంచి 50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు, కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఐతే నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీ శాఖకు చెందినవని అధికారులు కొర్రీ వేస్తున్నారన్నారు.ఈ అంశంపై రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పని చేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్టులో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజక వర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించినట్లు మంత్రి పొంగులేటి చెప్పారు.మిగిలిన 403 ఎకరాలకు సంబంధించి ఈ పైలట్ ప్రాజెక్ట్‌కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేశామన్నారు.మొత్తం 23 వేల ఎకరాలో సర్వే నిర్వహించగా,అందులో 12 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించామన్నారు. ఇందులో 8 వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయన్నారు.వాటి 4.వేల ఎకరాలు పాసు పుస్తకాలతో సాగు ఉన్నాయని వివరించారు. మిగిలిన 403 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలా ఇవ్వవలసి ఉందన్నారు. ఈ సర్వేలో 293 ఎకరాలకు సంబంధించి 3069 మంది వ బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వా పాసు పుస్తకాలను రద్దు చేశామని తెలిపారు.వీటికి రైతు భరోసా, రైతు బీమా తదితరాలనా రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వే ఎకరాలు అటవీ భూమిని



గుర్తించామని,ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీల్లై నంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకా సూచించారు. సమావేశంలో మాజీ మంత్రిజానా రెడ్డి,నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయిక్,రెవెన్యూ శాఖ సెక్రటరీ డీఎస్ లోకే కుమార్,సీసీఎల్ఏ సి.సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు.గ్యాలరీల్లో నిరంతారయంగా భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు.గరుడసేవరోజు 3లక్షలమంది భక్తులువాహనసేవవీక్షించేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. తొమ్మిదిరోజులుపాటు జరిగే తిరుమలేశుని బ్రహ్మోత్సవాల వాహనసేవలు,ఆలయంలో జరిగే స్వప్నతిరుమంజనం విశేషాల వివరాలతో ముద్రించిన వాహనసేవల బుక్లెట్ను మంగళవారం మధ్యాహ్నం అన్నమయ్య భవనంలో ఆవిష్కరించారు.



## త్వరలో భారత్ కు రానున్న బ్రిటన్ ప్రధాని

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** భారత్ పర్యటనకు సిద్ధమవుతున్న యూకేప్రధాని స్టార్మర్ భారత్-బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు కొత్త దశలోకి వెళ్లబోతున్నాయి.అక్టోబర్‌లో యూకే ప్రధాని కీర్ స్టార్మర్ భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముంబైలో జరగనున్న ఫిన్‌టెక్ సదస్సులో పాల్గొననున్నారు.పర్యటన ఉద్దేశ్యం:ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం,స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను మరింత పటిష్టంచేయడం ప్రధాన లక్ష్యం.ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ లండన్ పర్యటించిన సందర్భంగా,ఫిన్‌టెక్ రంగంలో సహకారం వంటి అంశాలపై కీలక చర్చలు జరిగాయి.వాటి కొనసాగింపుగా ఈ పర్యటన జరగనుంది.అసలు ఇది వేసవిలోనే జరగాల్సి ఉన్నప్పటికీ వాయిదాపడింది.ఇప్పుడు అక్టోబర్‌చివరి నాటికిజరిగే అవకాశముంది.మోదీ-స్టార్మర్ భేటీలుగత జూలైలో మోదీ లండన్ పర్యటన సందర్భంగా స్టార్మర్‌తో పాటు బ్రిటన్ రాజుకింగ్ చార్లెస్-3తో కూడా సమావేశమయ్యారు.ఆ సమయంలో మోదీ గౌరవార్థం ప్రత్యేక విందు కూడా ఏర్పాటు చేయబడింది.భవిష్యత్ సంవత్సరాల్లో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని ఇరుదేశాధినేతలు సంకల్పించారు.ఈ నేపథ్యంలో స్టార్మర్ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది.

## విద్యుత్ రంగ సంస్కరణలు, మంత్రుల బృందం

**హైదరాబాద్,సెప్టెంబర్17:**విద్యుత్ రంగ సంస్కరణలు,రుణఉపశమనం,డిస్కామ్లను బలోపేతం చేయడానికి కేంద్రంకృషి చేస్తోందని కేంద్ర ఇంధనశాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ తెలిపారు. ఇందుకుగాను ప్రభుత్వ సంస్థలలో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వేగవంతం చేయాలని రాష్ట్రాలనుకోరారు.విద్యుత్ పంపిణీ,వినియోగాల సాధ్యతను పరిష్కరించడానికి ఏర్పాటుచేయబడిన మంత్రుల బృందం(గ్రూప్‌ఆఫ్ మినిస్టర్స్)మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్ అధ్యక్షతన ఐదవసారి సమావేశమైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణలను అమలు చేయడానికి కేంద్ర,రాష్ట్రాలతోపాటు, నియంత్రణ సంస్థలు సహకార ప్రయత్నాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.వినియోగదారులకు విద్యుత్తును అందించడంలో పంపిణీ సంస్థల కార్యాచరణ, ఆర్థిక ఆరోగ్యం కీలకమన్నారు. కేంద్ర, రాష్ట్రాలు అమలు చేయబోయే ప్రతిపాదిత ప్రణాళిక పంపిణీ సంస్థల రుణ భారాన్ని తగ్గించి, నమ్మకమైన విద్యుత్ సరఫరాను అందించడంలో వాటి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాలు,కార్పొరేషన్ నుండి సీనియర్ పాల్గొన్నారు.




